క్లుప్తంగా

సాధారణ ప్రసవాలకు కృషి చేయాలి



బాన్సువాడ: మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో శుక్రవారం ఇంటర్నేషనల్ మిడ్‌వైఫ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలే లక్ష్యంగా వైద్యులు కృషి చేయాలన్నారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యులు సుధ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు ఉచితంగా ఇవ్వాలి



కామారెడ్డి రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూలు బ్యాగులు, బూట్లు ఉచితంగా ఇవ్వాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు రాజ్‌కుమార్, తిరుపతి, సాయి మౌర్య, చందర్ నాయక్, జంగం శ్రీశైలం, చెవ్వలింగంలు పేర్కొన్నారు. టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.

జ్ఞాపకశక్తి పోటీల్లో ప్రతిభ



కామారెడ్డి అర్బన్: వరల్డ్ మెమరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ముంబాయిలో నిర్వహించిన జ్ఞాపకశక్తి ఛాంపియన్ షిప్ జూనియర్ కేటగిరీ పోటీల్లో కామారెడ్డికి చెందిన పేరం మధుమిత ప్రతిభ చూపి రెండో స్థానంలో నిలిచారు. వచ్చే నెల బెంగుళూరులో నిర్వహించనున్న అంతర్జాతీయ జ్ఞాపకశక్తి పోటీల్లో పాల్గొననున్నట్టు మధుమిత పేర్కొన్నారు. ఆమె గతంలో కామారెడ్డిలో నిర్వహించిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు పోటీల్లోనూ మొదటి స్థానంలో నిలిచారు. దేశ విదేశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.

ప్రమాద బీమా చెక్కుల పంపిణీ



బాన్సువాడ రూరల్: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల బాలరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన భార్య గంగామణికి కొత్తాబాదిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శిరీష్ రూ.10 లక్షల బీమా చెక్కును అందజేశారు. బ్యాంకులో ఖాతా ఉన్న వారు రూ.500 చెల్లిస్తే బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ సర్పంచ్ రఘురామయ్య, నాయకులు మల్లారెడ్డి, నయీమ్ పాల్గొన్నారు.

భిక్కనూరు: మండల కేంద్రమైన భిక్కనూరుకు చెందిన మహిళా రైతు బసగల్ల ఎల్లవ్వ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో జనతా పాలసీ కింద రూ. లక్ష బీమా చెక్కును మృతురాలి భర్త సిద్దరాములుకు విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, డైరెక్టర్లు మైపాల్‌రెడ్డి, మద్దురి నర్సింలు, వెంకటిగౌడ్, అంబల్ల మల్లేశం, ధందు నర్సింలు,సాయిలు, దప్పు రవి పాల్గొన్నారు.

గీత కార్మికులకు బీమా ఎంతో ప్రయోజనం



సదాశివనగర్: మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడి మరణిస్తే రైతుల మాదిరిగా వర్తింపజేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం ప్రతినిధులు సాయగౌడ్, నర్సాగౌడ్, నాగా గౌడ్, మల్లగౌడ్, మైసాగౌడ్, రాజాగౌడ్, యాదగౌడ్, బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించాల్సిందే..

- అప్పటి వరకు సమ్మె కొనసాగిస్తాం
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వెల్లడి
- జిల్లా వ్యాప్తంగా ఆందోళన

సాక్షి, నెట్‌వర్క్: ఉద్యోగాలను మూడేళ్లలో క్రమబద్ధీకరిస్తామని చెప్పిన ప్రభుత్వం తర్వాత పట్టించుకోలేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ల సాధన కోసం వారు చేపట్టిన సమ్మె శుక్రవారంకు 8వ రోజుకు చేరుకుంది. వంట, వార్పు అక్కడే చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా ఎల్లారెడ్డిలో ఎంపీపీ మాధవి, పిట్లంలో జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, లింగంపేటలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, కామారెడ్డి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బట్టెంకి బాల్‌రాజు సమ్మెలో పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట: చిన్నారులతో కలిసి సమ్మెలో..



కామారెడ్డిలో మానవహారం..



పెద్దకొడప్‌గల్‌లో..



లింగంపేటలో కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపిన వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు



బీర్కూర్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన..



పిట్లంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మద్దతు..

జూనియర్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ



కళాశాల నిర్మాణం కోసం భూమి పూజ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్

బీబీపేట: మండల కేంద్రమైన బీబీపేటలో కస్తూర్బా గాంధీ మహిళా జూనియర్ కళాశాల నిర్మాణానికి శుక్రవారం జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలామని, ప్రిన్సిపాల్ మంగ పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం..



తాడ్వాయిలో శివాజీ విగ్రహం కోసం..

తాడ్వాయి: మండల కేంద్రమైన తాడ్వాయిలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం ఆర్యక్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. పనులు సకాలంలో పూర్తి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింలు, ఆర్యక్షత్రీయ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, బాలకిషన్ రావు, బిక్కన్‌రావు, కృష్ణమూర్తి, శంకర్‌రావు, బాపురావు, బల్వంతురావు, ఉత్తంరావు, బాలాజీ రావు పాల్గొన్నారు.

15వ తేదీ నుంచి సీఎం కప్ పోటీలు

ఎల్లారెడ్డిరూరల్: సీఎం కప్ పోటీల నిర్వహణపై ఎంపీపీ మాధవి శుక్రవారం పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 15 నుంచి 35 ఏళ్లలోపు ఉన్నవారు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు 98495 22001 నంబర్‌లో ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, పీఈటీలు సతీష్, అతిఖుల్లా పాల్గొన్నారు.

కార్యవర్గం..

- కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియామకం



భిక్కనూరు: మండల కాంగ్రెస్ ఎస్టీ విభాగం అధ్యక్షుడిగా మల్లుపల్లి గ్రామానికి చెందిన సురేష్ నాయక్‌ను నియమించారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆయనకు నియమాక పత్రంను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరన్‌రెడ్డి, బల్యాల సుదర్శన్, బీంరెడ్డి, కుంట లింగారెడ్డి, దయాకర్ రెడ్డి, సిద్దగౌడ్, తిర్మల్‌స్వామి పాల్గొన్నారు.

- గౌడ సంఘం..

సదాశివనగర్: గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా చంద్రాగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా నర్సా గౌడ్, ఉపాధ్యక్షులుగా యదా గౌడ్, నాగా గౌడ్, ప్రధాన కార్యదర్శి గా చక్రధర్ గౌడ్, కార్యదర్శిగా మల్ల గౌడ్, కోశాధికారిగా రాజా గౌడ్ ఎన్నికయ్యారు.

ఓపెన్ పరీక్షల్లో అక్రమాలపై విచారణ జరపాలి



ఏఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

కామారెడ్డి టౌన్: ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, విద్యార్థుల నుంచి డబ్బు వసూలుపై విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఏఎస్పీ అనోన్యకు వినతిపత్రం అందజేశారు. మాస్ కాపీయింగ్ కోసం ఒక్కో విద్యార్థితో రూ.10 వేలు వసూలు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఆజాద్, ఐరెని సందీప్, ముదాం అరుణ్, విఠల్, సురేష్, లక్ష్మన్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు.. ఆర్థిక మలుపు



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విద్యుత్ అధికారులు

పెద్దకొడప్‌గల్: విద్యుత్ పొదుపు చేస్తే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించినవారం అవుతామని మండల విద్యుత్ అధికారి రవీందర్ రైతులకు సూచించారు. విద్యుత్ పొదుపు కోసం ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లు తప్పనిసరిగా వాడాలన్నారు. విద్యుత్ సమస్యలుంటే 9491075534 నంబర్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ మంత్రి షబ్బీర్ అలీ

భిక్కనూరు: రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని మాజీ మంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. భిక్కనూరుకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పప్పుల రాజేందర్‌రెడ్డి, బాలక్రిష్ణ, అబ్బుగారి మాణిక్యం, దుంపల ఎల్లారెడ్డి శుక్రవారం షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజలకు సీఎం కేసీఆర్‌పై ఉన్న భ్రమలు తొలగిపోయాయన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లింబాద్రి, కిసాన్‌విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు బీంరెడ్డి, అందే దయాకర్‌రెడ్డి, దుంపల మోహన్‌రెడ్డి, సిద్దగౌడ్, కర్నాల శ్రీనివాస్, మద్దురి రవితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.



షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

రోడ్డు పనులు ప్రారంభం

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ దళితవాడ నుంచి మల్లన్న ఆలయం వరకు బీటీ రోడ్డు పనులను ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ద్యావర సాయిరెడ్డి, తిప్పాపూర్ సర్పంచ్ కొక స్వామి, సింగిల్‌విండో చైర్మన్ ఎస్సు వెంకటరెడ్డి, వంగేటి చిన్న నర్సారెడ్డి ప్రారంభించారు.



ఆధ్యాత్మికం

- హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



లింగంపేట: మండలంలోని బాయంపల్లిలో శుక్రవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, సర్పంచ్ కండ్లపల్లి బాలయ్య, పచ్చంటి సాయిలు, అంజయ్య, నారాయణ, ఎల్లయ్య, సాయిలు, నాయకులు సిద్దారెడ్డి, విఠల్‌రెడ్డి, నర్సింలు, రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కాళీమాత విగ్రహం..



బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాళీమాత విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

- సామూహిక శ్రీనవదుర్గ వత్రం



కామారెడ్డి అర్బన్: తూర్పు హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీశారదా మాతా ఆలయంలో సామూహిక శ్రీ నవదుర్గ వత్రం నిర్వహించారు. ప్రతి పున్నమికి నవదుర్గ వత్రం చేయడం వల్ల ఎన్నో ఫలితాలు ఉంటాయని అర్చకులు తెలిపారు.

- పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్‌లో పెద్దమ్మ దేవాలయ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి వొడిబియ్యం పోసి కట్న కానుకలు సమర్పించారు. సాయంత్రం బోనాలను ఊరేగించి తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తనయుడు గంప శశాంక్, సర్పంచ్ కదిరే సాగర్‌గౌడ్, ముదిరాజ్ కుల పెద్దలు మంద పెద్ద సిద్ధయ్య, చిన్న సిద్ధయ్య, కొయ్యల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

- మద్నూర్‌లో రథోత్సవం

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్ రథ్‌గల్లీలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయంలో రథపౌర్ణమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పాత బస్టాండ్‌లోని హనుమాన్ ఆలయం వరకు రథాన్ని ఊరేగించారు. శనివారం కూడా రథోత్సవం వైభవంగా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గరుడవాహన సేవ

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలో తిరుమల దేవస్థానంలో శ్రీవారికి గరుడవాహన సేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలో సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సాయిబాబా ప్రతిమను పల్లకీలో ఉంచి ఊరేగించారు. సంగమేశ్వర గ్రామానికి చెందిన రాజిరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..



కామారెడ్డిలో దీక్ష చేస్తున్న వీవోఏలు



బేగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద..

కామారెడ్డి టౌన్: ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకేపీ వీవోఏలు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బతుకమ్మలతో ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షుడు బాబా గౌడ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సరిత రెడ్డి, శివరాం నాయక్, గంగా, విక్రమ్, తేలు బాలరాజు, ఆయా మండలాల వీవోఏలు కిషోర్, మోహన్ రావు, శివ కుమార్, శ్రీకాంత్, సాయి సుధీర్ పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ. 26 వేలు వేతనం చెల్లించాలని వీవోఏలు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రూ.10 లక్షల బీమా వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి వివొఏలు ఉమాకాంత్, పద్మ, నిర్మల పాల్గొన్నారు.

సింగిల్‌విండో భవన నిర్మాణ పనులు ప్రారంభం



మాచారెడ్డి : మండల కేంద్రమైన మాచారెడ్డిలో రూ. 70 లక్షలతో సింగిల్‌విండో భవన నిర్మాణానికి శుక్రవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీపీ నర్సింగరావు భూమి పూజ చేశారు. భవన నిర్మాణం పూర్తయితే రైతుల కష్టాలు తీరుతాయని వెల్లడించారు. విండో చైర్మన్ పూల్‌చంద్‌నాయక్, ఎంపీపీ నర్సింగారావ్, జెడ్పీటీసీ రాంరెడ్డి, సర్పంచ్ లలిత, నాయకులు బాల్‌చంద్రం, నర్సింలు, కంది ప్రభాకర్‌రెడ్డి, బూస శ్రీనివాస్, స్వామిగౌడ్, శ్రీనివాసచారి, రామస్వామి, క్రిష్టారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బదిలీ నిబంధనల్లో మార్పులు చేయాలి



మాట్లాడుతున్న తపస్ నాయకులు

బాన్సువాడ: కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తోన్న ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలను మార్చుచేయాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవరెడ్డి, భూనేకర్ సంతోష్‌లు డిమాండ్ చేశారు. రెండేళ్లు పూర్తి చేస్తుకున్న వారు ఇష్టముంటేనే బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనను ఉపసంహరించాలని కోరారు. సమావేశంలో తపస్ నాయకులు రమేష్, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు



గాంధారి: గండివేట్‌లో మక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్ సాయిరాం



శాబ్దిపూర్‌తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం..



మద్నూర్‌లో మక్క కేంద్రం..

కామారెడ్డి రూరల్: ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు రైతులకు సూచించారు. శుక్రవారం శాబ్దిపూర్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ వినోద లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ నిమ్మ మోహన్‌రెడ్డి, గూడెం బాల్‌రాజు, ఏఎంసీ డైరెక్టర్ రవి, ఏఈవో బాలకిషన్ పాల్గొన్నారు.

గాంధారి: మక్కలకు మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ముదెల్లి సింగిల్ విండో చైర్మన్ సాయిరాం సూచించారు. గండివేట్ సర్పంచ్ ఫారూఖ్‌తో కలిసి మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బలరామ్ నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు ప్రభుత్వ సింగిల్ విండో చైర్మెన్ శ్రీనివాస్ పటేల్ ప్రారంభించారు. కార్యాక్రమంలో సర్పంచ్ సురేష్, శంకర్‌రావ్, నర్సింలుగౌడ్, గఫార్, శివాజీ, కుషాల్, బన్సీపటేల్, బాబురావ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ హర్షణీయం

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం అని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, దేవులాలు పేర్కొన్నారు. బ్యాగులు, పాదరక్షలు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీవో

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అడివిలింగాల గ్రామంలో నర్సరీని ఎంపీవో ప్రకాష్ శుక్రవారం పరిశీలించారు. వాటరింగ్ డే కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలకు నీళ్లు పోశారు. మొక్కలు ఎండకుండా చూడాలని సూచించారు.

సెల్‌ఫోన్ రికవరీ

ఎల్లారెడ్డి: మండల కేంద్రానికి చెందిన శంకర్ అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి ఆయనకు అందజేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్‌లో అప్‌లై చేసుకోవడంతో ఫోన్‌ను ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లు గుర్తించి అక్కడి నుంచి తెప్పించినట్లు వెల్లడించారు.

ఆర్థిక సహాయం

తాడ్వాయి: మండల కేంద్రమైన తాడ్వాయికి చెందిన బెస్త రాజయ్య అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స నిమిత్తం బాధిత కుటుంబానికి ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌కు చెందిన నాయకులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్‌రెడ్డి, రాంచంద్రం, రమేష్, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే కంటి వెలుగు కేంద్రాలు

దోమకొండ: మండలంలోని సీతారాంపల్లిలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి చూపు తగ్గిన వారికి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జాలిగాం నాంపల్లి, ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ కౌషిక్‌రెడ్డి, ఎంపీవో తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్, దోర్నాల లక్ష్మి, ఏవో పవన్‌కుమార్, డాక్టర్ సంతోష్, ఏపీవో రజని, కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.



భిక్కనూరు: కంటి చూపు పరిరక్షణకు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాలిరెడ్డి సూచించారు. గుర్జకుంటలో ఆయన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్ మనోరమ, నేతలు రమేష్‌రెడ్డి, రాంరెడ్డి, డాక్టర్ యెమిమా పాల్గొన్నారు.